మాతృవనం.. పర్యావరణానికి ప్రాణాధారం

అనుభవ్ అవార్డ్స్ 2024

- సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ 2024కి అనుభవ్ అవార్డులను ప్రదానం చేసింది.
- పదవీ విరమణ చేసిన ప్రభుత్వ అధికారులు అత్యంత ప్రభావవంతమైన అంతర్దృష్టితో దేశానికి అందించిన అత్యుత్తమ సేవలను గుర్తించి వారికి అనుభవ్ అవార్డులను అందజేస్తున్నారు.
- 7వ అనుభవ్ అవార్డుల ప్రదానోత్సవం 2024, ఆగస్ట్ 28న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. ఈ వేడుకలో అత్యధికంగా 33% మహిళా అవార్డ్ గ్రహీతలు ఉన్నారు, ఇది పాలనలో పెరుగుతున్న మహిళల భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది.
- 'అనుభవ్ పోర్టల్'ను 2015, మార్చిలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.
- తమ సర్వీస్ మొత్తం సముపార్జించిన అనుభవాన్ని రంగరించి డాక్యుమెంట్ చేయడానికి ఉద్దేశించిందే ఈ విలక్షణమైన ప్రాజెక్టు.
- భవిష్యత్ పరిపాలనా సంస్కరణలు, సుపరిపాలన పద్ధతులకు ఆధారంగా ఉండేలా జ్ఞాన సంపదను నిక్షిప్తం చేయడం ఈ చొరవ ప్రాథమిక లక్ష్యం.
- వివిధ ప్రభుత్వ విధానాల ప్రభావాన్ని మెరుగుపరచడం కోసం వారికున్న ఆలోచనలు పంచుకోడానికి కూడా ఇది వారికి తగిన అవకాశం ఇస్తుంది.
- పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల అనుభవాలను పంచుకునేందుకు, మరింత ప్రోత్సహించేందుకు, 2016లో వార్షిక అవార్డులు ప్రారంభించారు.
- 5 అనుభవ్ అవార్డులు, 10 జ్యూరీ సర్టిఫికెట్లతో కూడిన ఈ అవార్డులు అడ్మినిస్ట్రేటివ్ వర్క్, గుడ్ గవర్నెన్స్, రీసెర్చ్, ప్రాసీజర్స్ సింప్లిఫికేషన్, అకౌంట్స్, ఫీల్డ్ వర్క్ కంట్రిబ్యూషన్స్, వర్క్ ఇంప్రూవ్‌మెంట్ కోసం నిర్మాణాత్మక ఫీడ్‌బ్యాక్ వంటి వివిధ విభాగాల్లో ప్రదానం చేస్తారు.
- 2016లో ప్రారంభమైనప్పటి నుంచి, 59 అనుభవ్ అవార్డులు, 19 జ్యూరీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

1. **అనుభవ్ అవార్డులు :** గ్రహీతలకు మెడల్, సర్టిఫికెట్, రూ. 10,000ను అందిస్తారు.
2. **జ్యూరీ సర్టిఫికెట్లు :** సన్మానించిన వారికి మెడల్, సర్టిఫికేట్ అందిస్తారు.

భాషా సమ్మాన్ అవార్డు

- తెలుగు, సంస్కృత భాషల్లో 40కి పైగా కావ్యాలు, నాటకాలు రచించిన ప్రముఖ సాహితీవేత్త, పండితుడు బేతవోలు రామబ్రహ్మం ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ అవార్డు-2021ను సాహితీ సేవకు గుర్తింపుగా దక్షిణ భారతదేశం నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.
- ప్రాచీన, మధ్యయుగ సాహిత్యానికి ఆయన అందించిన సేవలకు దీన్ని అందజేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ రూ.లక్ష నగదు, తామ్రపత్రంతో సత్కరించింది.
- రామబ్రహ్మంతోపాటు ఉత్తరాది నుంచి పురుషోత్తం అగర్వాల్, అవతార్ సింగ్, ఈశాన్యం నుంచి రెంతలీ లర్వానా, రోజమా చాంగ్తు, దక్షిణాది నుంచి బేతవోలు రామబ్రహ్మం, మలయాళీ రచయిత కేజి పాలోస్ ఈ పురస్కారాలను స్వీకరించారు.
- సంస్కృతం, ప్రాకృతంతోపాటు దేశంలోని భారతీయ భాషల



- కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సుమారు ఎకరం విస్తీర్ణంలో మాతృవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.
- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి 'అమ్మ కోసం ఒక చెట్టు (Plant for Mother)' ప్రచారంలో భాగంగా ఐఏఆర్ఐకి చెందిన పూసా ప్రాంగణంలో మొక్కలు నాటారు.
- దేశంలోని వ్యవసాయ మంత్రిత్వ శాఖ, ఐసీఏఆర్ సంస్థలు, సీఏయూలు, కేవీకేలు, ఎస్ఏయూలు వాటి అనుబంధ కార్యాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అమ్మ పేరుతో ఒక చెట్టు-ఏక్ పేడ్ మా కే నామ్

- ప్రధాని మోదీ 2024, జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'అమ్మ పేరుతో ఒక చెట్టు#ఏక్ పేడ్ మా కే నామ్ #Plant4Mother#' అంతర్జాతీయ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదొక పర్యావరణ ఉద్యమం, ఈ ఉద్యమంలో పాల్గొని మొక్కలు నాటి తమ తల్లిని, భూమాతను గౌరవించడం జరుగుతుంది.
- ప్రధాని తీర్మానాన్ని ధ్రువీకరిస్తూ, దేశంలోని మంత్రిత్వ శాఖలు నేడు ఒక ప్రజా ఉద్యమంగా అమ్మ కోసం ఒక చెట్టు' ప్రచారాన్ని ప్రారంభించాయి.
- ఇందులో భాగంగా 2024, సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు, 2025, మార్చి నాటికి 140 కోట్ల మొక్కలు నాటేలా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రణాళిక సిద్ధం చేస్తుంది. పర్యావరణ మంత్రిత్వ శాఖ అసోలా భాటి వన్యప్రాణి అభయారణ్యంలో 2024, జూన్ 20 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

మిషన్ లైఫ్ : పర్యావరణ స్పృహ, జీవనశైలిలో మార్పుపై భారత ప్రభుత్వం ప్రారంభించిన 'మిషన్ లైఫ్' ఉద్దేశాన్ని కూడా ఈ మొక్కలు నాటే కార్యక్రమం నెరవేరుస్తుంది. మొక్కల పెంపకం ద్వారా నేల సారవంతమవుతుంది. నీటి నాణ్యత మెరుగుపడుతుంది, చెట్లు జీవవైవిధ్యాన్ని పెంపొందిస్తాయి. చెట్లు రైతులకు కలప, కలపయేతర ఉత్పత్తులతో అదనపు ఆదాయం.

కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అధ్యయనం

- భారత్‌లోని 81 నదులు, ఉపనదుల్లోని నీటి నమూనాల్లో భార లోహాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్టు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది.
- భారత్‌లో 2022, జనవరి నుంచి డిసెంబరు మధ్యకాలంలో 328 నదీ పరీవాహక పర్యవేక్షణ కేంద్రాల్లో నీటి నమూనాలను పరీక్షించగా వాటిలో 141 (43 శాతం) కేంద్రాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ భార లోహాలు ప్రమాదకర స్థాయికి మించి ఉన్నట్టు ఈ నివేదిక పేర్కొంది.

ఈ అధ్యయనంలో భాగంగా 13 రాష్ట్రాల్లోని 99 జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లో 81 నదులు, ఉపనదులకు సంబంధించిన నీటి నమూనాలను పరీక్షించారు. వాటిలో ఆర్సెనిక్, కాడ్మియం, క్రోమియం, రాగి, ఇనుము, సీసం, పాదరసం, నికెల్ వంటి భార లోహాలు సురక్షిత పరిమితికి మించి ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు.

- యమునా నదిలో సేకరించిన శాంపిల్స్‌లో పాదరసం స్థాయిలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) అనుమతించిన పరిమితి కంటే తొమ్మిది రెట్లు అధికంగా ఉన్నట్టు గుర్తించారు.
- 9 నదులు, ఉపనదులపై ఉన్న 17 కేంద్రాల్లో ఆర్సెనిక్ మాత్రమే అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వీటిలో 13 కేంద్రాలు గంగా, గోమతి నదులపై ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌ల్లోని 17 నదులు, ఉపనదుల పరీవాహక ప్రాంతాల్లోని 13 కేంద్రాల్లో పరీక్షించిన నీటి నమూనాల్లో సీసం పరిమితికి మించి ఉందని పేర్కొంది.
- గంగానది ఉపనది భగీరథి నీటి నమూనాల్లో ఆర్సెనిక్, సీసం, ఇనుము పరిమితికి మించి లభించాయి. కర్ణాటకలోని కేంద్రంలో తుంగభద్ర నమూనాల్లో క్రోమియం, పాదరసం, సీసం సురక్షిత స్థాయికి మించి ఉన్నాయి.
- గంగానదిలో ఆర్సెనిక్, సీసం, ఇనుము, రాగి వంటి భార లోహాలు అధిక స్థాయిలో ఉన్నాయి.
- మానవ కార్యకలాపాల కారణంగా నదీ జలాలు విషపూరిత లోహాలతో కలుషితమవుతున్నాయని, దీని వల్ల జీవ, జంతుజాలానికి గణనీయమైన ముప్పు పొంచి ఉందని ఈ నివేదిక పేర్కొంది.

12వ నౌకాదళ సిబ్బంది చర్చలు

- భారత్-దక్షిణాఫ్రికా దేశాల నావికాదళాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఆగస్ట్ 27-28 తేదీల్లో న్యూఢిల్లీ వేదికగా 12వ భారత్-దక్షిణాఫ్రికా నావికాదళ సిబ్బంది మధ్య చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా నౌకాదళ సంబంధాలు, కార్యాచరణ సమన్వయ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకున్నారు.
- ఈ ఏడాది ద్వైపాక్షిక చర్చల్లో సన్నద్ధత, సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కార్యాచరణ శిక్షణ వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తూ దేశాల మధ్య భవిష్యత్ సహకారానికి బలమైన పునాది వేశారు.

ముఖ్యాంశాలు : ఇరు వ్యవస్థల మధ్య సురక్షిత సమాచార మార్పిడి వ్యవస్థ ఏర్పాటు.

- సముద్ర రంగంలో రోజు రోజుకు నెలకొంటున్న సంక్లిష్టతలను పరిష్కరించడానికి ఇబ్సామార్ (ఇండియా-బ్రెజిల్-దక్షిణాఫ్రికా మారిటైం ఎక్స్‌ర్‌సైజ్ - IBSAMAR) వంటి నిరంతర విన్యాసాల ద్వారా పరస్పర కార్యాచరణ చర్యలు.
- అణు, జీవ, రసాయన, రక్షణ (ఎన్‌సీబీడీ), నష్టనివారణ అంశాల్లో ఉత్తమ పద్ధతుల మార్పిడికి ఉన్న అవకాశాలు, నిపుణుల మార్పిడి (ఎస్ఎంఈఈ) ద్వారా డైవింగ్ సాయం అనే అంశాలు.
- సిబ్బంది బదలాయింపు, ఆయా శిక్షణా కేంద్రాల్లో సిబ్బంది అధునాతన శిక్షణ కోర్సులను పొందే అవకాశాలు.
- ఇరు దేశాల మధ్య సాగిన చర్చలు సముద్ర వ్యాపార భద్రత, కార్యాచరణ సహకారం కోసం భాగస్వామ్య దార్శనికతకు ఉదాహరణగా నిలుస్తాయి.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ప్రసార భారతిలో...

ప్రసార భారతి పరిధిలోని దూరదర్శన్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 70
- **పోస్టులు:** టెక్నికల్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 12
- **వెబ్‌సైట్:** https://prasarbharati.gov.in

ఎన్‌టీపీసీలో...

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 250
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్, సీ అండ్ ఐ
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్‌తోపాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 28
- **వెబ్‌సైట్:** https://ntpc.co.in

జేసీఐలో...

జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (జేసీఐ)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 90
- **పోస్టులు:** అకౌంటెంట్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ఇన్‌స్పెక్టర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 30
- **వెబ్‌సైట్:** https://www.jutecorp.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: పాలిటీ, పోటీ పరీక్షల ప్రత్యేకం కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఆచార్య నాగార్జునుడు ఏ శాస్త్రాల్లో నిష్ణాతుడు?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

తెలంగాణ చారిత్రక పూర్వయుగం

1. తెలంగాణలోని బృహత్ శిలా సమాధుల్లో లభ్యమైన వస్తువులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 1. చేప గాలాలు
బి. పెద్ద మారూరు - చిన్న మారూరు 2. ఇత్తడి గంట
సి. హస్మత్‌పేట్ 3. మట్టిగాజులు, బొమ్మలు
డి. మౌలాలి 4. రాగులు
1) ఎ-4, బి-1, సి-2, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

2. రాక్షస గూళ్లు లేదా పాండవ గూళ్లు అంటే?
ఎ. బృహత్ శిలా ప్రజలు నిర్మించిన సమాధులు
బి. బృహత్ శిలా ప్రజలు నిర్మించిన నివాస గృహాలు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండు సరైనవే

3. నవీన శిలాయుగ పనిముట్లు తెలంగాణలో కింది ఏ ప్రాంతంలో లభ్యమయ్యాయి?
ఎ. పెద్దపల్లి - కదంబపూర్
బి. హైదరాబాద్ - కోకాపేట
సి. నాగర్‌కర్నూల్ - చిన్న మారూరు
డి. గద్వాల - ఐజా
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

4. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
ఎ. మధ్య శిలాయుగానికి చెందిన పనిముట్లను సూక్ష్మశిలలు అంటారు
బి. కుమ్మరి చక్రం ప్రాచీన శిలాయుగం నుంచి వినియోగంలోకి వచ్చింది
సి. కృత్రిమ గృహ నిర్మాణం మధ్య శిలాయుగంలో ప్రారంభమైంది
డి. తెలంగాణలో తొలి మానవుడు కృష్ణా-గోదావరి తీరంలో నివసించాడు
1) ఎ, బి 2) బి
3) సి 4) సి, డి

5. బృహత్ శిలాయుగానికి సంబంధించి కింది వాటిలో సరికానిది గుర్తించండి.
ఎ. జాగర్ అనే పురావస్తు శాస్త్రవేత్త ఆదిచనల్లూరులో తొలి బృహత్ శిలా సమాధులు కనుకున్నారు
బి. బృహత్ శిలా యుగానికి చెందిన బ్రాహ్మీ లిపి కూడా సమాధుల్లో లభ్యమైంది
సి. బృహత్ శిలా యుగ నాగరికతను కేవలం శాసనాల ద్వారానే అధ్యయనం చేయగలం
డి. బృహత్ శిలా యుగప్రజలు రాగి, కాంస్యంతో పాటు ఇనుమును కూడా విరివిగా వాడారు
1) ఎ, డి 2) బి
3) సి 4) సి, డి

6. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
ఎ. ఆచార్య పరబ్రహ్మ శాస్త్రి ప్రకారం బౌద్ధ జాతకాల్లో చెప్పిన ఆంధ్రనగరి - కోటిలింగాల
బి. ఆంధ్రులు కర్ణాటకలోని బనవాసి ప్రాంతానికి చెందిన వారని తెలిపే గ్రంథం - మహాభారతం
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండూ కావు

7. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
ఎ. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం దగ్గర అశోకుడి శాసనం ఫలకం లభ్యమైంది
బి. కోటిలింగాల, కొండాపూర్, వీరాపురం ప్రాంతాల్లో విద్దాంక నాణేలు లభ్యమయ్యాయి
సి. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలు మౌర్యుల పాలనలో ఉన్నట్లు అశోకుడి 13వ శిలాశాసనం తెలియజేస్తుంది
డి. అశోకుడి శాసనాలు కర్నూలు జిల్లాలోని ఎర్రగుడి, రాజుల మందిగిరి అనే గ్రామాల్లో లభ్యమయ్యాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండూ కావు

8. శ్రీముఖుని గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. మహారాష్ట్రలోని పొనార్ అనే గ్రామంలో కూడా శ్రీముఖుడి నాణాలు లభ్యమయ్యాయి
బి. పురాణాల ప్రకారం ఇతను తొలిరాజు
సి. శ్రీముఖుడి నాణేలపై ఏనుగు, ఉజ్జయిని చిహ్నం లభ్యమైంది
డి. కొండాపూర్‌లో ఇతని 7 రాగి నాణేలు, ఒక పొటిన్ నాణాలు లభించాయి
1) బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

9. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. కోటిలింగాల ప్రాంతంలో మహాతలవర గోబధ, మహాతలవర సమగోప అనే రాజుల నాణేలు లభించాయి
బి. మౌర్యుల పాలన అనంతరం కొంత కాలం పాటు తెలంగాణ ప్రాంతంలో చిన్న చిన్న గణరాజ్యాలు పాలన చేశాయని పరబ్రహ్మ శాస్త్రి అభిప్రాయం
సి. పెద్దపల్లి జిల్లాలో ఏర్పడ్డ రాజ్యానికి చెందిన శలకసుడు అనే రాజుకు చెందిన నాణేలు లభించాయి
డి. మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలో ఏర్పడిన రాజ్యం పేరు సదా రాజ్యం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

10. శాతవాహనులకు సంబంధించి కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) జైన గ్రంథాల ప్రకారం శాతవాహనుడు ఒక ప్రజా తిరుగుబాటులో అంతమయ్యాడు
2) భారతదేశంలో బ్రాహ్మణులకు భూదానాలను ఇచ్చే సంప్రదాయాన్ని శాతవాహనులు ప్రారంభించారు
3) కన్వ నాణేలు మహారాష్ట్రలోని నెవాసలో లభ్యమయ్యాయి
4) శ్రామణుల యోగక్షేమాలు చూడటానికి కన్వ మహామత్తరను నియమించాడు

11. నానాఘాట్ శాసనం గురించి సరైనవి గుర్తించండి.
ఎ. మొదటి శాతకర్ణి భార్య నాగానిక ఈ శాసనాన్ని వేసింది
బి. నాగానిక కుమారుడైన పూర్ణోత్సంగ, వేదసిరి పాలన కాలంలో ఈ శాసనం వేయించారు
సి. భాగవత మతానికి చెందిన వాసుదేవ కృష్ణ, సంకర్షణ, అష్టదిక్పాలకుల ప్రస్తావన ఉంది
డి. నానాగఢ్ శాసనం ఇంద్రుని ప్రస్తావనతో ప్రారంభమవుతుంది
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

12. కింది వాటిలో నానాఘాట్‌లోని బౌద్ధ గుహలో లభించిన ప్రతిమల్లో లేని వారిని గుర్తించండి.
1) సిముకుని సోదరుడు కన్హ
2) మొదటి శాతకర్ణి, అతని తండ్రి సిముక
3) యువరాజులు వేదసిరి, కుమార శాతవాహన
4) నాగనిక, ఆమె తండ్రి త్రనై కైరో

13. కింది వాటిలో హాలుడి గురించి ప్రస్తావిస్తున్న గ్రంథాలను గుర్తించండి.
ఎ. హర్ష చరిత్ర
బి. అభిదాన చింతామణి
సి. కామసూత్ర
డి. కర్పూర మంజరి
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

14. శాతవాహనుల కాలంలో విద్యా కేంద్రాలుగా విలసిల్లిన నాగార్జున కొండ మహావిహారం గురించి సరికానిది గుర్తించండి.
1) దీన్ని యజ్ఞశ్రీ శాతకర్ణి నిర్మించాడు
2) ఫాహియాన్ ప్రకారం ఇందులో 1500 గదులున్నాయి
3) దీనికి ఆచార్య నాగార్జునుడు శిలా ప్రాకారాలను, గ్రంథాలయాలను నిర్మించాడు
4) ఇది హీనయానానికి చెందిన బౌద్ధ విశ్వవిద్యాలయం

15. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. సంస్కృత భాషను ఆదరించిన శాతవాహన రాజు కుంతల శాతకర్ణి
బి. తొలినాళ్లలో కొలనుపాక జైనమత కేంద్రంగా ప్రసిద్ధి చెందింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండు కావు

16. ఆచార్య నాగార్జునుడు కింది ఏ శాస్త్రాల్లో నిష్ణాతుడు?
1) తర్క, గణిత, భూగోళ శాస్త్రాలు
2) ఖగోళ, వృక్ష, జంతు శాస్త్రాలు
3) తర్క, వేదాంత, ఆధ్యాత్మిక శాస్త్రాలు
4) తత్వ, వైద్య, రసాయన శాస్త్రాలు

17. తెలంగాణలో ధూళికట్ట అనే ప్రదేశం దేనికి ప్రసిద్ధి చెందింది?
1) శాతవాహనుల కాలంలో ఇది ఒక ప్రసిద్ధ వర్తక ప్రదేశం
2) క్రీస్తుపూర్వం రెండో శతాబ్దానికి చెందిన ఒక బౌద్ధ స్థూపం ఇక్కడ ఉంది
3) తెలంగాణలోకి గోదావరి నది ఇక్కడ ప్రవేశిస్తుంది
4) ఈ ప్రదేశంలో రాణి రుద్రమను సంహరించారు

18. మొదటి శాతకర్ణి గురించి కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. మొదటి శాతకర్ణి మాల్వా, విదర్భను జయించాడు
బి. మొదటి శాతకర్ణి మరణానంతరం ఇతని భార్య నాగానిక ఇతన్ని కీర్తిస్తూ నానాగఢ్ శాసనం వేసింది
సి. పుణె సమీపంలో దొరికిన ఇతని నాణెంపై అశ్వమేధ యాగం చేస్తున్న చిత్రం ఉంది
డి. రుద్ర దమనుడు వేసిన జునాగఢ్ శాసనం ఇతన్ని దక్షిణ ప్రజాపతి అని కీర్తిస్తుంది
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి 4) సి, డి

19. 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' గ్రంథం ప్రకారం కింది ఓడరేవులను జతపరచండి.
ఎ. బారిగజ (barygaza)1. కొచ్చిన్
బి. తిండిస్ 2. బ్రోచ్
సి. ముజిరిస్ 3. పాండిచ్చేరి
డి. పోడుక 4. కాలికట్
1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

20. శాతవాహనుల నాణేలకు సంబంధించి సరైనది గుర్తించండి.
ఎ. కొండాపూర్, నాగార్జున కొండ ప్రాంతాల్లో శాతవాహనుల టంకశాలలు బయల్పడ్డాయి
బి. శాతవాహనులు మిశ్రమ లోహమైన పొటిన్ నాణాలను ముద్రించారు
సి. శాతవాహనులు నాణేలపై ద్విభాష శాసనాలు ముద్రించారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

21. కొండకుందాచార్యుడు రాసిన సారత్రయంలో లేని గ్రంథాన్ని గుర్తించండి.
1) పంచాస్థి కాయసార
2) ప్రవచన సార
3) సమరసార 4) అంగుత్తర సార

22. శాతవాహనులకు రోమన్లతో జరిగిన విదేశీ వాణిజ్యం గురించి సమాచారాన్ని ఇస్తున్న గ్రంథాలు?
ఎ. అజ్ఞాత నావికుడు రాసిన పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ
బి. టాలమీ రాసిన జియోగ్రఫీ
సి. ప్లీనీ రాసిన నేచురల్ హిస్టరీ
1) ఎ, బి 2) బి, సి
3) సి, ఎ 4) ఎ, బి, సి

23. శాతవాహనుల మూలాలకు సంబంధించి లభిస్తున్న ఆధారాలు అవి అందిస్తున్న వివరాలను జతపరచండి.
ఎ. సోమదేవుడి కథసరిత్సాగరం 1. శాతవాహనులు బ్రాహ్మణులు
బి. జీన ప్రభసూరి కల్ప ప్రదీప 2. శాతవాహనులు శూద్రులు
సి. శాసనాలు 3. శాతవాహనులు యక్షులు
డి. పురాణాలు 4. శాతవాహనులు నాగజాతి వారు
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

జవాబులు

1.1	2.1	3.4	4.2
5.3	6.3	7.2	8.3
9.1	10.1	11.4	12.1
13.1	14.4	15.3	16.4
17.2	18.1	19.1	20.4
21.4	22.4	23.3	

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్